# విషవలయం


- సూరేపల్లి విజయ

**చాలారోజుల తరువాత సొంత ఊరు వెళుతున్నందుకు సంతోషంగా ఉంది. హైటెక్ బస్సు హై వే మీద శరవేగంతో దూసుకుపోతున్నప్పటికీ నాకు మాత్రం అది నెమ్మదిగా పోతున్నదనిపిస్తోంది.**

చుట్టూ చెట్లు, పొలాలు, కొండలు, గుట్టలు, మేఘాలు ప్రకృతి ఒడిలో కూర్చున్నట్టుగా, అమ్మఒడిలో తలపెట్టి పడుకున్నట్టుగా మనసంతా ఆవరిం చిన ఒక మధురానుభూతి. ఆ అనుభూతిలో కళ్లుమూశాను. కాలచక్రం గిర్రున తిరిగింది.

నేల నింగిని తాకినందుకేనేమో ఆకాశం ఎరుపెక్కింది. కొంగలు పొలా ల్లోంచి జట్లుగా పైకి లేచి ఆకాశంలో ఎగురుతూ తమ స్థావరాలవైపు పోతు న్నాయి. పొలంగట్టు వెంట ఆడకూలీలు ఎడమచేతితో నెత్తిమీద మోపును, కుడిచేత్తో కొడవలిని పట్టుకుని ఒకరి వెనుక ఒకరు వయ్యారంగా నడుచు కుంటూ లయబద్ధంగా పాడుకుంటూ ముందుకు సాగిపోతున్నారు.

తాటిచెట్లకు కల్లుకుండలు కంఠాభరణాల్లా వేలాడుతున్నాయి. అక్కడ క్కడా చెట్లకింద వనితలు పిక్కల పైకి మోకాళ్లవరకు గోచీపోసి చీర బిగుతుగా కట్టి కొంగు నడుముకు బిగించి, విల్లులా వంగి ముంతకు పీచునడ్డంపెట్టి కల్లు వంచుతుంటే మగరాయుళ్లు పిల్ల వంకే చూస్తూ.... ఆపకుండా దోనెతో తాగు తూ ముంతను ఖాళీ చేస్తున్నారు. అది చూస్తుంటే (గ)మత్తుగా అనిపించింది. నిజంగా అనుభవించేవాళ్లకెలా ఉంటుందో?! చందు నడిగి తెలుసుకోవాలి. వాడు నా బాల్య స్నేహితుడు. ఇప్పుడేం చేస్తున్నాడో!



## గలపాగోస్

ప్రపంచంలో భూమిమీద అతి ప్రాచీనమైన జంతువు తాబేలు. ఈక్వెడార్‌కు పడమటి దిశలో పసిఫిక్ మహాసముద్రంలో గల దీవులలో రాక్షసి తాబేళ్లు నివసిస్తున్నాయి. వీటిని 'గలపాగోస్' అంటారు. అందువలననే ఈ దీవులకు కూడా అదే పేరు వచ్చింది. ఈ దీవులు అగ్నిపర్వతాలతో నిండి ఉంటాయి. స్పానిష్ భాషలో 'గలపాగోస్' అంటే తాబేలు అని అర్థం. ఈ రాక్షసి తాబేళ్లు అయిదు అడుగుల నిడివి, రెండున్నర అడుగుల ఎత్తు, నాలుగు వందల పౌన్ల బరువు కలిగి ఉంటాయి. రోజుకి నాలుగు మైళ్లు ప్రయాణం చేయగలవు.

**శ్రీకొండ** (ఎర్రబోడు)

"సోడా! సోడాయ్!" అని కేకలు వినపడడంతో ఈ లోకంలోకి వచ్చాను. పేట వచ్చేసింది. బాగుతీసుకుని బస్సు దిగి గూడెం బస్సుకోసం వెదకసాగాను. కంట్రోలర్‌నడిగితే ఏడు గంటలకెళ్లాల్సిన బస్సు ఇంకా రాలేదు. ఆ తరువాత ఎనిమిది గంటలకు, ఆఖరి బస్సు తొమ్మిది గంటలకు అని చెప్పాడు. ఈలోగా మూత్ర శాలకెళ్లి కడుపులో బరువు దించేసుకుని, దాహంగా అనిపిస్తే ఒక సోడా తాగి బెంచిమీద కూర్చున్నాను. చంద్రం బ్రాందీ షాపుండేది పేటలోనే కానీ, మద్యనిషేధం వల్ల అదిప్పుడు మూతపడి ఉంటుంది. వాకబు చేస్తే గూడెం లోనే ఉంటున్నాడని తెలిసింది. గూడెం బస్సు రాగానే ఎక్కి కూర్చున్నాను. బస్సు కదులుతుంటే సైదులు, వెంకులు ఎక్కారు. వాళ్లిద్దరూ మా(జీ) జీతగాళ్లు.

"దండాలు, దొరా! బాగున్నారా?" అని నన్ను పలకరించి నా వెనుక సీట్లో కూర్చున్నారు.

"ఆఁ, బాగానే ఉన్నాను. మీరెలా ఉన్నారు?" అడిగాను.

"మా సంగతేం చెప్పమంటారు?" మొదలుపెట్టాడు సైదులు.

"ఈ ఏడు వర్షాల్లేక పంటలన్నీ ఎండిపోయినాయి!" అన్నాడు వెంకులు.

"పెట్టిన పెట్టుబడి గూడ రాలేదు."

"కూలి నాలీ చేదాదమన్నా పని దొరకటంలేదు.'

ఇలా ఇద్దరూ ఒకరితో ఒకరు పోటీ పడ్డట్టులగా చెప్పుకుపోతున్నారు. కండక్టరు టికెట్ కోసం రావడంతో ఆపేశారు.

ఎర్రబస్సు పోతోంది. బయటికి చూస్తే అంతా చీకటి. బస్సు ఆగినప్పుడు మాత్రమే లైట్లు కనిపిస్తున్నాయి. బస్సు లైట్ల వెలుగులో కాలువ కనిపించింది. కాలువ దాటితే వచ్చేది మా ఊరే.

బస్సు కాలువ దాటుతోంది. నా మనసు ఒక్కసారిగా ఉప్పొంగింది. ఒళ్లంతా పులకరించింది.

ఊరు సమీపిస్తుండడంతో కిటికీలోంచి బయటికి చూస్తున్నాను. వీధి దీపాలవెలుగులో అక్కడక్కడా గోడలమీద ఎర్రని అక్షరాలతో పోస్టర్లు కనిపించాయి. నాలో ఉత్సుకత పెరిగింది. బస్సు దిగగానే ఆ పోస్టరు చదివి స్థాణువయ్యాను.

సైదులు, వెంకులు నా చేతిలోని బాగు తీసుకుని నన్ను ఇంటి దగ్గర దిగబెట్టి వెళ్లారు. ఇంటికెలా వచ్చానో నాకే తెలియదు.

అమ్మ, నాన్న నన్ను సంతోషంగా కౌగలించుకుని కుశలప్రశ్నలు అడుగుతున్నారు. వాళ్ల సంతోషంలో పాలుపంచుకోలేకపోతున్నాను. మనసంతా ఆ పోస్టరే ఆక్రమించుకుంది. ఆ పోస్టరులో ఉన్న అక్షరాలు నాకు భూతద్దం లో నుండి చూస్తున్నట్లు కనిపిస్తున్నాయి.

'చంద్రం! నీకు ఒక వారం గడువిస్తున్నాం. ఈలోగా నీవు నాటు సారా వ్యాపారం అమ్మడం ఆపకపోతే తగిన శాస్తి చేస్తం! ఖబడ్దార్!'

-దళం

"ఏమిరా అలా ఉన్నావ్?" అంటూ అమ్మ నన్ను కదుపుతోంది. నాన్న నన్ను నెమ్మదిగా కుర్చీ దగ్గరకు తీసుకెళ్లి కూర్చోబెట్టాడు.

అమ్మ కంగారుగా లోపలకెళ్లి ఒక గ్లాసుతో మంచినీళ్లు తెచ్చి నా ముఖం మీద చల్లబోతోంటే, ఆ గ్లాసును లాక్కుని మంచినీళ్లనీళ్లు గటగటా తాగేశాను. శక్తినంతా కూడదీసుకుని వార్ హెచ్చరిక పోస్టర్ గురించి నాన్నను అడిగాను.

"ఓహో!, అదా! చెప్తానులే! ముందు నువ్వు లేచి స్నానం చేసి రా! భోంచేస్తూ మాట్లాడుకుందాం!' ' అని నాన్న అంటుంటే అప్పుడు కానీ అమ్మ మనసు కుదుటపడింది.

రాష్ట్రంలో మద్యనిషేధం విధించడం వల్ల పేటలోని చంద్రం వైన్ షాపు మూతపడటం పొరుగు రాష్ట్రాల నుండి మద్యం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడటం జైలు శిక్షపడటం విడుదలయిన తరువాత మొదలు పెట్టిన సారా వ్యాపారం అన్నీ వివరంగా చెప్పాడు. "ఆ పోస్టర్ వేసిన దగ్గరనుండి చంద్రం ఇంటికి రావడంలేదు. అది వేసి ఇవాళ్టికి సరిగ్గా వారం!" అంటూ ముగించాడు.

భోజనం అయిందనిపించి వసారాలో మంచంపై పడుకున్నాను. కానీ ఎంతకీ నిద్ర రావటంలేదు. చంద్రంతో గడిపిన రోజులే గుర్తొస్తున్నాయి.

* * *

ప్రైమరీ స్కూలు నుండి జడ్జి హైస్కూల్లోకి అడుగు పెట్టిన రోజా క్లాసు రూమ్‌లో ముందు వరుసలో అమ్మాయిలు - ఆ వెనుక వరుసలో నేను నా పక్కనే చంద్రం, అతని పక్క సురేష్. క్లాసు టీచరు అందరి పేర్లు చదువుతూ రోల్ నంబర్స్ చెప్పి పాఠం మొదలుపెట్టాడు. ఇంతలో చంద్రం నా ముందున్న అమ్మాయి జడ లాగాడు. నేను, సురేష్ చూస్తూనే ఉన్నాం మళ్లీ జడ లాగాడు. ఇక ఆ అమ్మాయి ఊరుకోక లేచి, "సార్! వెనుక నుండి ఎవరో జడ లాగు తున్నారు!" అని చెప్పడంతో వెంటనే చంద్రం లేచి, "సార్! వాడే లాగాడు, సార్!" అని నన్ను చూపించాడు.

"నేను కాదు, సార్!" అని మొత్తుకున్నాను. సురేష్ కూడా కాదని చెబు తూనే ఉన్నాడు. అయినా అతను వినిపించుకోలేదు. నన్ను పిలిచి చెయ్యి చాప మని బెత్తంతో ఒక్కటంటించాడు.

"అబ్బా!" అని అరిచాను. నాకు తెలియకుండానే కళ్ల నుండి నీళ్లు వచ్చాయి. అంతటితో ఆగక ఆ పీరియడ్ అంతా నన్ను బెంచిపై నిలబెట్టాడు. చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తుంటే చంద్రం నావైపు మొదట గర్వంగా ఆ పై జాలిగా చూశాడు. చివరికి అతని కళ్లు చెమ్మగిల్లడం చూశాను. ఇంటర్వెల్‌లో "సారీ!" చెప్పి ఇంకెప్పుడూ అలా చేయనని నాతో వాగ్దానం చేశాడు. అప్పటి నుండి ఇద్దరం మంచి మిత్రులమయ్యాం. రోజూ స్కూలుకు ఇంటికి కలిసి వెళ్తుండే వాళ్లం.

హైస్కూలు జీవితం ఐదు సంవత్సరాలు - ఐదు రోజుల్లాగా గడిచి పోయాయి. ఇంటర్‌లో ఇద్దరం విడిపోవలసి వచ్చినందుకు చాలా బాధపడ్డాం. సెలవల్లో కలుసుకునేవాళ్లం. ఇంటర్ పరీక్షయిపోయిన తర్వాత ఒక రోజు సాయంకాలం కాలువగుట్ట దగ్గర ఇద్దరం కూర్చున్నాం.

"ఇంటర్ తర్వాత ఏం చేయాలనుకుంటున్నావు?" అడిగాడు చంద్రం; నీటిలోకి గులకరాళ్లను ఒక్కొక్కటి విసురుతూ.

"ఎంసెట్‌కి ప్రిపేరవుతున్నాను. రాంక్‌వస్తే ప్రొఫెషనల్ కోర్సులో జాయి నవుతాను. లేదా, డిగ్రీ చేస్తాను. మరి నీవు?"

"నా చదువు సంగతి నీకు తెలుసుగా! అయినా

ఏం చదివినా ఏ ఉద్యోగా లొస్తున్నాయని?"

"అలాగని చదువు మానేస్తావా?"

"అసలు నేను ఇంటర్ పాసవుతే కదా! ఒకవేళ పాసయి డిగ్రీ చేసినా నాకు ఉద్యోగం వస్తుందన్న నమ్మకమే లేదు. అయినా ఉద్యోగం చేసి ఏం సంపాదిం చగలం?"

"అయితే ఏం చేస్తావు?"

"ఏదైనా వ్యాపారం చేద్దామనుకుంటున్నాను.'

"వ్యాపారంలో లాభనష్టాలుంటాయి కదా! ఉద్యోగం చేస్తే ప్రతి నెలా జీతం వస్తుంది. ఏ రిస్కూ ఉండదు!" అన్నాను.

"తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించగలగడం ఒక్క వ్యాపారంలోనే సాధ్యం!' ' అనుభవజ్ఞుడిలాగా చెప్పాడు చంద్రం.

"నాకు మాత్రం ఉద్యోగమే చేయాలనుంది. ఇంతకీ ఏ వ్యాపారం చేయాలనుకుంటున్నావు?"

"కొంత పొలం అమ్మి పేటలో బ్రాందీ షాపు పెట్టాలనుకుంటున్నాను. నీవు ఉద్యోగంలో చేరేలోగానే ఎంత డబ్బు సంపాదిస్తానో చూడు!" ధీమాగా చెప్పాడు.

సూర్యుడు పడమట క్రుంగిపోతుంటే గృహోన్ముఖులమయ్యాం.

* * *

ఉదయం నిద్ర లేవగానే నోట్ల వేప పుల్ల వేసుకుని, చెంబుతో బహిర్భూమికై కాలువగట్టు వైపు బయలుదేరాను. ఊరు దాటాక కొద్దిదూరంలో రోడ్డు కిరువైపులా దట్టంగా పెరిగిన తుమ్మచెట్లను నరుకుతూ కనిపించారు సైదు లు, వెంకులు. వాళ్ల సమీపంలో ఒక ఎడ్లబండి. కట్టెలను తీసుకెళ్లటానికి తెచ్చి ఉంటారు. వాళ్లను దాటి కాలువ గట్టును సమీపిస్తుంటే పక్కన దట్టంగా ఉన్న చెట్ల పొదలమాటు నుండి సన్నగా మూలుగు వినిపించింది.

పొదలమధ్య చోటు చేసుకుని వెళ్లి చూశాను. చంద్రం అచేతనంగా పడి ఉన్నాడు. బట్టలు రక్తసిక్తమై ఉన్నాయి. చేతిలో తెల్ల కాగితం మడిచి ఉంది. తీసుకుని తెరిచాను. అన్నలు వదిలిపెట్టి వెళ్లిన కాగితం. కళ్లు అక్షరాల వెంబడి కదిలాయి.

ఇది నీమొదటి తప్పుగా భావించి దేహశుద్ధి చేసి వదిలివేస్తున్నాం. ఇప్పటికైనా సారా వ్యాపారం మానేయ్! లేకుంటే ప్రజా కోర్టులో బహిరంగంగా నీకు మరణశిక్ష!

-దళం.

చదువుతుంటే కాళ్లు, చేతులు వణకసాగాయి. కళ్లుబైర్లు కమ్మాయి. ఎలాగో తమాయించుకుని చంద్రన్ని జాగ్రత్తగా పరిశీలించాను. ఊపిరాడు తోంది. కళ్లతో చూస్తున్నాడు కానీ నోటి నుండి మాట రావటంలేదు. కాళ్లూ, చేతులు కదలడంలేదు. నన్ను గుర్తుపట్టాడు. అతని కళ్ల మళ్లీ చెమ్మగిల్లాయి. నాకు ధైర్యం వచ్చింది. ఒక్క ఉదుటున సైదులు, వెంకులు దగ్గరకెళ్లి విషయం చెప్పి బండిమీద చంద్రాన్ని ఇంటికి చేర్చాము. మంచంమీద పడుకోబెట్టి వెంకులును ఆచారి డాక్టరును పిలుచుకురమ్మని పంపించాను. ఎందుకైనా మంచిదని సైదులుతో శీనయ్యగారి ట్రాక్టరు కోసం కబురంపించాను.

చంద్రాన్ని చూసి వాళ్లమ్మమ గుండెలుబాదుకుంటూ, "అనుకున్నంత పని అయ్యిందిరో! ఓరి నాయనో, ఓరి దేవుడా! నా మాట వినకపోతివిరో! ఓరి నాయనో, ఓరి దేవుడా!' ' అంటూ శోకం మొదలెట్టింది.

చంద్రం భార్య, పిల్లలు అతని పక్కనే కూర్చుని హృదయ విదారకంగా రోదిస్తున్నారు. వాళ్లను ఓదార్చడం నా వల్ల కావటం లేదు. పొరుగిళ్ల నుండి జ నం వచ్చి, చూసి కంట తడి పెడుతున్నారు.

ఆచారి డాక్టరు "ఇక్కడ లాభంలేదు, వెంటనే పేటకు తీసుకెళ్లండి!" అన్నాడు చంద్రాన్ని చూసి.

ట్రాక్టరు వస్తే చంద్రాన్ని ట్రాలీలో ఎక్కించమని చెప్పి గబగబా ఇంటికి చేరాను. ఊహించినదే అయినా జరిగిన విషయం తెలుసుకున్న అమ్మా, నాన్న లు చాలా బాధపడ్డారు. మొహం కడుక్కుని, డ్రెస్ చేసుకుని బాగ్ తీసుకుని బయలుదేరుతుంటే అమ్మ ఏడ్చింది. ఆమె బాధను నేనర్థం చేసుకోగలను. కానీ ఏం చేయను? "మళ్లీ త్వరలోనే వస్తాను!" అని చెప్పి బయలుదేరాను. ట్రాక్టరు నా కోసమే ఆగి ఉంది. నేను ఎక్కాగానే కదిలింది.

* * *

పేటలో గవర్నమెంటు డాక్టరు చంద్రానికి ప్రాథమిక చికిత్స చేసి - "పరిస్థితి ఆందోళనకరంగా ఉంది, ఆలస్యం చేయకుండా హైదరాబాదు తీసుకెళ్లండి!" అని చెప్పి అంబులెన్స్ ఏర్పాటు చేశారు.

అపోలో హాస్పిటల్‌లో జాయిన్ చేశాము. ఖర్చు ఎక్కువైనా సకాలంలో వైద్య సహాయం అందడం వల్ల చంద్ర త్వరగానే కోలుకుంటున్నాడు.

హాస్పటల్ నుండి రేపు విడుదల చేస్తారనగా, ఆ రోజు సాయంత్రం రూమ్ నుండి బయటకు వచ్చి ఇద్దరం ఒక పక్క కూర్చున్నాం.

"ఇప్పటివరకు ఎంత సంపాదించావ్?" అడిగాను చంద్రాన్ని.

"ఎగతాళి చేస్తున్నావా, ఏం సంపాదించలేదని?' ' బాధగా బదులిచ్చాడు.

"లేదు, చంద్రా! నిజం తెలుసుకోవాలని అడుగుతున్నాను."


"బ్రాందీషాపు ఉన్నంతవరకు బాగానే సంపాదించాను. కనీసం ఐదు లక్షలయినా సంపాదించి ఉంటాను. జీవితం జల్సాగా గడిచింది. రోజూ ఒక క్వార్టర్ బాటిల్, మటన్, చికెన్ బిర్యానీతో.'


"మరింకేం?"

"బ్రాందీషాపు మూతపడటంతో నాకు తెలియకుండానే నేను విష వల యంలో చిక్కుకుపోయాను."

"ఎలా?"

"వ్యాపారం కోసం వెతకసాగాను. ఈలోగా సాయంకాలం కాగానే మందు కావాలనిపించేది. పైగా నా పాత కస్టమర్లు కూడా మందుకోసం నా వెంట పడేవారు. దాంతో మొదలైంది మద్యం స్మగ్లింగ్ వ్యాపారం. ఒక ఫుల్ బాటిల్ అమ్మితే






**కుమారి:** నాకు మగాళ్లలో నచ్చేదేమిటో తెలుసా ...ఛాతీమీది వెం[్రుకలు. చొక్కా పైబొత్తం తీసినప్పుడు కాస్త కన బడితే బాగుంటుంది. త్వరగా చూసేయడం, తీరిగ్గా ఇంటి'కెళ్లి దాని గురించి కలలు కనడం.

**ప్రమద:** నాకూ అంతే! మనిషి ఎలా నుంచున్నాడు, అతని భుజాలు రొమ్ములో ఎలా వచ్చి కలిశాయి అన్నది చూస్తాను. భుజాలు వంచేసి గూనిలా నుంచుంటే నాకసహ్యం. అలాంటి వాళ్ల ఒళ్లంతా వంగిపోయే ఉంటుందంటారు.

**శ్రీమతి:** చాల్లే. అలా ఏం కాదు కానీ, ఛాతీమీద తెల్ల వెంట్రుకలు దోబూచులాడినా బాగానే ఉంటుంది తెలుసా! నాకూ అదే ఇష్టం. దాని తర్వాత చెప్పాలంటే నిశితంగా చూసే కళ్లంటే నా కిష్టం.

**వనిత:** నాకూనూ! అలా గుచ్చేసినట్టు, దీర్ఘంగా చూసే చూపుల్నుంచి చూపు మరల్చుకోవడం కష్టం సుమా!

**భామ:** నాకు పెదాలుకూడా ఇష్టమే. కాలేజీలో మా క్లాసుమేటొకతను సిగరెట్టు ముట్టించేటప్పుడు అతని పెదాలు బిగుసుకునేవి చూడూ...భలే సెక్సీగా ఉండేది!

**కుమారి:** మీసాలంటే నాకు చచ్చేటంత ఇది. కానీ అవి ఒత్తుగా, పెదాలమీద అమర్చినట్లుండాలి. బూచాడిలా ఉండకూడదు.

**శ్రీమతి:** ఆమాటకొస్తే మగాడికి సెక్సప్పీలిచ్చేవి ఇంకా ఉన్నాయి - విశాలమైన భుజాలు, కోసుగా, బలంగా ఉన్న గడ్డం, సన్నటి పొడవాటి కాళ్లు, కంటికింపుగా పెదాలమీద చిందే నవ్వు ... అవునూ, నేనొకటడుగుతా చెప్పండి. సెక్స్ సామర్థ్యానికీ, సైజుకీ ... మీ కర్థమయిందిగా ... సంబంధం లేదంటారుగా ఈ సెక్స్ కాలమిస్టులు. సైంటిఫిక్ రీజనింగ్ పక్కనబెట్టి చెప్పండి - మీకా విషయంలో పట్టింపు ఉందా?

**భామ, కుమారి, ప్రమద, వనిత యువతి:** (కోరస్‌గా) ఓఁ!

**- శిల్ప**

కనీసం రెండువందలు లాభం వచ్చేది. సరిగ్గా అప్పటి నుండి మొదల య్యాయి నా కష్టాలు."

"అవునా?"

"ఇప్పుడెందుకులే, అవన్నీ!"

"అలా అనను, ప్లీజ్, చెప్పు!"

"అన్నల పేరుతో ఉత్తరాలొచ్చేవి డబ్బుకోసం. ఇవ్వకపోతే చంపే స్తామని బెదిరింపు. వాళ్లు అసలో, నకిలీనో తెలిసేది కాదు. కానీ ప్రాణ భయంతో కోరిన డబ్బు ఇచ్చేవాడిని."

"ఈ విషయం తెలియదు."

"మిగిలినవన్నీ తెలుసుగా! ఇప్పుడే హాస్పిటల్‌ఖర్చులతో సంపాదించి దంతా పోయినట్టే."

"అంటే, నీ సంపాదన కాలం గ్రాఫ్ స్టడీగా ఎంత పైకి పోయిందో, స్టీప్‌గా అంత కిందికి దిగిందన్నమాట!" మనసులోనే అనుకున్నాను. పైకి మాత్రం, "పోతే పోనీలే చంద్రం, మళ్లీ సంపాదిస్తావులే!" అన్నాను ఓదార్పుగా.

"సంపాదించింది మిగలలేదని కాదు, నా బాధ నా వల్ల మా వాళ్లు ఎంత మానసిక క్షోభ ననుభవించారు! నిన్ను కూడా ఎంత కష్టపెట్టాను?'

'చంద్రం రియలైజ్ అయ్యాడు. థాంక్ గాడ్!'

"రేపు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవుతున్నావు. ఊరెళ్లి ఏం చేస్తావు? మళ్లీ అదే వ్యాపారమా?"

"ఈసారి చెప్పను. చేసి చూపిస్తాను. పాతరొచ్చులోకి దిగనని మాత్రం హామీ ఇస్తున్నాను' ' మళ్లీ వాగ్దానం చేశాడు.

"ఎప్పుడు చూపిస్తావ్?" నడుస్తూ అడిగాను.

"నీకు ఉత్తరం రానే వరకూ వేచి ఉండు!"

* * *

ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న చంద్రం ఉత్తరం వచ్చింది. ఆత్రంగా విప్పాను.

"మిత్రమా!

"నీవు ఊరెళ్లి ఏం చేస్తావు? అని నీవు అడిగినప్పుడే నిశ్చయించుకున్నాను. వ్యవసాయం చేయాలని. మొదట భూగర్భజల నిపుణుడిని సంప్రదించి ఎక్కడ బోరు వేయించాలో సర్వే చేయించాను. బోర్ సక్సెయింది. దానికి కరెంట్ మోటారు పెట్టించాను. నీరు వృథా కాకుండా పైప్‌లైన్‌లు వేయించాను. ఈ పనులన్నిటికీ కావలసిన ఆర్థిక సహాయం అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బాంక్ అందచేసింది. వ్యవసాయ అధికారులను కలిసి భూసారపరీక్షలు చేయించాను. అధికదిగుబడినిచ్చే పంటలు, వాటి సాగుబడి వివరాలను ఎప్పటి కప్పుడు తెలుసుకుటూ వ్యవసాయం మొదలుపెట్టాను. ఉన్న ఐదెరకాలలో మూడు ఎకరాలలో పండ్ల తోటలు, ఒక ఎకరంలో పూలతోట వేశాను. మిగిలిన ఎకరంలో కూరగాయలు పండిస్తున్నాను. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి సాధించి మండలాభివృద్ధి అధికారులచే ప్రశంసలందుకున్నాను. నన్ను ఆదర్శంగా తీసుకుని మన ఊరి రైతులంతా ఆధునిక పద్ధతులతో వ్యవసాయం మొదలుపెట్టారు. ఇప్పుడు ఊరి రూపురేఖలే మారిపోయాయి.

"త్వరగా వస్తావు కదూ! నీ రాక కోసం ఎదురు చూస్తూ ఉంటా.

"నీ స్నేహితుడు

"చంద్రం."

విషవలయం నుండి బయట పడగలిగినందుకు మనసులోనే అభినందించాను చంద్రాన్ని.